# MEMENTOES

Appreciation mementoes were issued by E.G.Dt. Joint Collector, Sri J. Satyanarayana, and Ramachandrapuram MLA, Sri Thota Trimurthulu to all the Cadets and ANOs of VSM College for serving the devotees at the time of Maha Pushkarams (Godavari Pushkarams) conducted at Someswara Swamy temple, Kotipalli and Bheemeswara Swamy temple, Draksharama from 14.07.2015 to 25.07.2015





Jul-17
2015

Kotipalli Godavari Puskarams





కోటిపల్లి సోమేశ్వరుని దర్శనం కోసం భక్తుల నిరీక్షణ భీమేశ్వర సన్నిధిలో పాయకరావుపేట ఎమ్మెల్యే అనిత

సీఐ పీ కాశీవిశ్వనాథ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. స్వామివారి దర్శనానికి భక్తులు గంటల కొద్ది క్యూలైన్లలో నిలబడ్డారు. తాగునీటి లేక వారు అవస్థలు పడ్డారు. పలువురు చిన్నారులు, వృద్ధులు, మహిళలు కళ్లు తిరిగి పడ్డారు.



భీమేశ్వరాలయంలో క్యూలైన్లలో వేచిఉన్న భక్తులు

Andhra Bhoomi
26-7-2015

# సమిష్టి కృషితోనే పుష్కరాలు విజయవంతం








హంస వాహనంపై శ్రీ ఛాయా సోమేశ్వరస్వామి, అభినందన సభలో ప్రసంగిస్తున్న జెసి, ఎన్‌సిసి, నావెల్, ఆర్మీ విభాగాధిపతులను సన్మానిస్తున్న దృశ్యం

రామచంద్రపురం, జూలై 26: పుష్కరాల సందర్భంగా కోటిపల్లిలో 12 రోజుల పాటు సుమారు 22 లక్షల మంది యాత్రికులు పుణ్య గౌతమీ గోదావరి నదిలో స్నానమాచరించిన సందర్భంగా ఎటువంటి అపశృతులు చోటు చేసుకోకుండా విజయవంతం అవ్వడానికి సమిష్టి ప్రయత్నమే కారణమని జెసి ఎస్ సత్యనారాయణ స్పష్టం చేశారు. శనివారం అర్ధరాత్రి పుష్కరాల సందర్భంగా విధులు నిర్వహించిన వివిధ శాఖల అధికారులకు, స్వచ్ఛంద సేవాసంస్థల వారికి, ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సిసి యూనిట్ల సభ్యులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాల బహూకరణ కార్యక్రమం ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు చేతుల మీదుగా జరిగింది. ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులు విధులు నిర్వహించారని, అయితే పారిశుద్ధ్య పనివారు నిర్వహించిన కృషి అత్యంత ప్రశంసనీయమని వారిని ప్రత్యేకంగా కొనియాడారు. జెసి ఎస్ సత్యనారాయణ, పుష్కర ప్రత్యేకాధికారులు ఆర్ అనూరాధ, కలిదిండి సీతారామరాజు, డిఎస్పీ రవీంద్రనాథ్ మాట్లాడుతూ 4 వేల జనాభా కలిగిన కోటిపల్లి గ్రామానికి 12 రోజుల సమయంలో 25 లక్షల మంది యాత్రీకులు రావడం అందుకు తగిన ఏర్పాట్లను అధికారుల, ప్రజాప్రతినిధుల నాయకుడు తోట త్రిమూర్తులు స్వీయపర్యవేక్షణ చేయడం ఎంతో ఆనందదాయకమన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ కె సుబ్బారావు, బిజెపి నాయకుడు కర్రి చిట్టిబాబు, గ్రామ సర్పంచ్ కర్రి నాగవేణి చిట్టిబాబు, దేశం పార్టీ నాయకులు అల్లూరి దొరబాబు, ఇనకోటి శ్రీనివాస్, మేడిశెట్టి రవికుమార్, నెక్కంటి బాలకృష్ణ, పుష్కర కమిటీ చైర్మన్ పప్పుల మసేను వెంకన్న (దేవు శ్రీను) ప్రసంగించారు. అంతకుముందు శ్రీ ఛాయా సోమేశ్వర స్వామిని ఆలయం నుండి గోదావరి గట్టుకు తీసుకువచ్చి, హారతి కార్యక్రమం నిర్వహించిన అనంతరం గౌతమీ గోదావరిలో జల విహారం చేయించారు.